

అసెంబ్లీ లో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాదరెడ్డి

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## రాష్ట్ర కురబ కార్పోరేషన్ డైరెక్టర్‌గా పీలేరు తెదేపా నాయకులు వలిగట్ల వెంకటరమణ



**వాల్మీకిపురం, నవంబరు 13 ప్రభాతవార్త:** రాష్ట్ర కురబ కార్పోరేషన్ డైరెక్టర్‌గా పీలేరు తెదేపా నాయకులు వలిగట్ల వెంకటరమణ పార్టీ అధిష్టానం నియమించింది. వాల్మీకిపురం మండలం జఠ్రావారిపల్లెకి చెందిన సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వల్లిగట్ల వెంకటరమణ 1982 తెదేపా ఆవిర్భావం నుంచి క్రియాశీలక కార్యకర్తగా ఉంటూ ఇప్పటి వరకు పార్టీ అభివద్ధికి కషిచేస్తూ వస్తున్నారు. వల్లిగట్ల విధేయతను గుర్తించిన పార్టీ తంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అనంతరం కడప జిల్లాలో పార్టీ పరిశీలకుడిగా నియమించింది.

## ఆదాయం ఘనం- సౌకర్యాలు శూన్యం...!

### నియోజకవర్గ పరిధిలోని వారపు సంతల దుస్తితి ఇది..

**పీలేరు, నవంబరు 13 ప్రభాతవార్త:**





నియోజకవర్గ పరిధిలోని వారపుసంతలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఒక్కో సంతకు రూ.15లక్షలు చొప్పున ఆదాయం సమకూరుతుంది. ఆదాయం ఘనంగా ఉన్నాసౌకర్యాలు మాత్రం శూన్యంగా కనపడుతుంది. దీంతో వ్యాపారులు, వినియోగదారులు సంతలకు రావాలంటే హడలెత్తిపోతున్నారు. ఇక్కడ వారపు సంతలకు సమకూరే ఆదాయం కల్పించిన సౌకర్యాలను పరిశీలిస్తే...పీలేరు వారపు సంతకు రూ.10లక్షలు వార్షిక ఆదాయం పంచాయతీకి సమకూరుతుంది. ఈసంతకు సదుం, కలికిరి, వాల్మీకిపురం, కలకడ, రాయచోటి, కల్లూరు,దామలచెరువు,చిన్నగొట్టిగల్లు, మండలాల నుంచి వ్యాపారులు వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తుంటారు. అయితే వారపు సంతలో కనీస సౌకర్యాలు లేక వ్యాపారులతో పాటు వినియోగదారులు అవస్తలు పడుతున్నారు.కనీసం తాగడానికి నీరు దొరకని పరిస్థితి నెలకొని ఉంది. గతంలో సంత నిర్వహించడానికి వ్యాపారులకు సౌకర్యార్థంగా కొన్ని దిమ్మెలు ఏర్పాటుచేసి సీసీ రోడ్లు నిర్మించారు. ప్రస్తుతం సీసీ రోడ్లపైవ్యాపారులు మట్టి తోలడంతో చిన్న పాటి వర్షానికి వారపుసంత చిత్తడిగా మారుతుంది. సత్రాలు లేక పట్టలు నిర్మించుకుని వ్యాపారాలు నిర్వహించుకుంటూ నెట్టుకుంటున్నారు. టెండరు కాంట్రాక్టర్లు శిస్తు వసూలు చేస్తున్నారు తప్ప, సౌకర్యాలు కల్పించుటకు ఆసక్తి చూపడం లేదు, సంత నిర్వహించిన అనంతరం శుభ్రం చేసిన దాఖలాలు లేవు.కలకడ వారపు సంతకు రూ.15లక్షలు , వాల్మీకిపురం వారపు సంతకు రూ.9లక్షలు, చింతపర్తి వారపు సంతకు రూ.6లక్షలు, గుర్రంకొండ వారపు సంతకు రూ.15లక్షలు,కలికిరి వారపు సంతకు రూ.6లక్షలువార్షిక ఆదాయం సమకూరుతుంది. ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు, కఠిక నేలపైనే వ్యాపారాలు నిర్వహించుకోవాల్సిన పరిస్థితి ఉంది. మరుగుదొడ్లు, తాగునీరు లేక వ్యాపారులు వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. ఎండకు, వానకు అడ్డంగా పట్టలు కట్టుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. పంచాయతీ అధికారులు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆదాయం సమకూరితే చాలని అధికార, పాలక వర్గాలు భావించినట్లు వ్యవహారిస్తున్నారు. దీంతో అటు వ్యాపారులు, వినియోగదారులు చేసేది లేక ఎవరిపసి వారు చేసుంటూ వెళుతున్నారు.

### ఈవో వివరణః

**పీలేరు మేజర్ పంచాయతీ పరిధిలో అవసరం మేరకు అభివృద్ధి పనులు గర్తించి పభ్రుత్వానికి పత్రిపాదనలు పంపాము. నిధులుమంజూరు కాగానే అభివృద్ధి పనులు చేపడతామని పీలేరు ఈవో గురుమోహన్ వివరణ ఇచ్చారు.**

## లక్ష్య సాధనలో నిష్పక్షపాతంగా పనిచేయాలి







- పరిధి దాటి పని చేస్తే సహించం
- ఇసుక క్వారీలలో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు
- పనితీరులో రాజంపేట అధికారుల నిర్లక్ష్యం
- జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

**రాజంపేట అర్బన్, నవంబర్ 13,** ప్రభాతవార్త: వేగం, నాణ్యత, నిష్పక్షపాతం చట్ట ప్రకారం పిజిఆర్ఎస్ ధరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వేగం, నాణ్యత, నిష్పక్షపాతంగా పిజిఆర్ఎస్ ధరఖాస్తులను పరిష్కరించాలని, రెవెన్యూ సర్వీసులలో ఎస్ఎల్ఏ పరిధి దాటరాదని హెచ్చరించారు. విధ్యార్థులకు అపార్ ఐడి కోసం నోటరీ కోరవద్దని సూచించారు. హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణంలో దశల వారీ ప్రగతి సాధించాలని స్పష్టం చేశారు. ఎన్‌పీసీఐలో బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. బుధవారం రాజంపేట, నందలూరు ఎంపీడీఓ కార్యాలయాలలో..సీఎంఓ పిజిఆర్ఎస్ ధరఖాస్తులు, విధ్యార్థులకు అపార్ ఐడి జనరేషన్, హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఇండ్ల నిర్మాణ ప్రగతి, ఎన్‌పిసిఐలో బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ అంశాలలో తాసిల్దార్లు, ఎంపీడీఓలు, డిటీలు, వీఆర్వోలు, గ్రామ మరియు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపీఎంలు, ఇతర మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వర్యులు సూచించిన విధంగా ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా, నాణ్యతగా చట్ట ప్రకారం నిష్పక్షపాతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం, పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులపై అదే రోజు లేదా మరుసటి రోజు క్షేత్రస్థాయిలో అర్జీదారులను కలిపి ఖచ్చితమైన విచారణ చేయాలని స్పష్టం చేశారు. పిటిషనర్‌తో విఆర్ఓ, ఆర్ఐ, తాసిల్దారు తప్పనిసరిగా మాట్లాడాలని ఆదేశించారు. ఏదైనా అంశంలో నోటీస్ ఇవ్వాల్సి ఉంటే చట్ట ప్రకారం నోటీస్ ఇచ్చి గడువు దాటిన వెంటనే దాని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రెవెన్యూ సర్వీసులు ఒక్కటి కూడ ఎస్ఎల్ఏ పరిధి దాటరాదన్నారు. చుక్కల భూములు, ఇనాం భూములు, ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ పరిశీలన వేగంగా, పారదర్శకంగా పక్కాగా విచారణ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఏదైనా తిరస్కరిస్తే అందుకు సంబంధించిన సరైన కారణాలు పేర్కొనాలని కోరారు. ఏదైనా భూముల సర్వే కొరకు ధరఖాస్తులు అందితే, ప్రభుత్వ భూములు చెరువులు, కుంటలు, పోరంబోకు తదితరాలకు ఉచితంగా సర్వే చేయాలని ఆదేశించారు. పట్టా భూములు, ప్రైవేట్ భూములకు సంబంధించి ఎఫ్‌లైన్ ధరఖాస్తు ఫీజు కట్టించి నిర్ణీత కాల పరిధిలోగా సర్వే పూర్తి చేయాలన్నారు. సీఎంఓ, పిజిఆర్ఎస్ ధరఖాస్తుల పరిష్కారంలో నందలూరులో ప్రగతి బాగుందని అబివర్ణించారు. రాజంపేటలో ఎక్కువ శాతం పెండింగ్ ఉందని, కొన్ని ధరఖాస్తులు దాదాపు 40రోజులు పైగా పెండింగ్‌లో ఉండటంపై తాసిల్దారు వీఆర్వోల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం పరిచారు. పనితీరు మెరుగుపరుచుకోకుండా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకే దేశం ఒకే విధ్యార్థి నినాదంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అపార్ ఐడి జనరేషన్‌ను వందశాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం వధ్యార్థుల ఆధార్ నెంబర్, ఆధార్ నందలి పుట్టిన తేది, స్కూల్ రికార్డులో ఉన్న పుట్టిన తేది మ్యాచ్ అయితే అపార్ ఐడి జనరేట్ అవుతుందన్నారు. వీఆర్వోవో, పంచాయతీ సెక్రటరీ వారిపరిధిలోని ప్రతి కాలేజీ, స్కూల్ తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. ఎంతమందికి ఐడి జనరేట్ అయింది, ఎంతమందికి కాలేదన్న వివరాలు తెలుసుకొని, ఎవరికైతే డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లేక ఇంకనూ అపార్ ఐడి జనరేట్ కాలేదో అలాంటి వారికి పంచాయతీ సెక్రటరీలు రికార్డ్ మేరకు లేట్ బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశించారు. ఒక వేళ రికార్డు లేకపోతే నాన్ అవైలబిటికి సర్టిఫికెట్ ఇచ్చి, వాళ్ల చేత లేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు ధరఖాస్తు చేయించాలని సూచించారు. వీఆర్వోలు లేట్ బర్త్ సర్టిఫికెట్ జారీ కొరకు నోటరిని అడగవద్దని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. ఎవరైనా నోటరీ అడిగినట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటి నుండి 10వ తరగతి వరకు స్కూల్ రికార్డు మరియు తల్లిదండ్రులు లేదా సంరక్షకుల స్వీయ ధృవీకరణ పత్రం తీసుకొని లేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు తాసిల్దార్ మరియు ఆర్డీఓలకు పంపాలని సూచించారు. విధ్యార్థులకు అపార్ ఐడి నిమిత్తం తల్లిదండ్రులు మీ చుట్టు తిరగరాదు. మానవతా ధృక్పధంతో పనిచేయాలన్నారు. ఇందుకు హెచ్ఎంలు, ఎంఈఓలు పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో తాసిల్దార్లు, ఎంపీడీలతో పూర్తిగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

**పటిష్టంగా హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి**

హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్‌లో నందలూరు 77శాతం, రాజంపేట 64శాతం ప్రగతిలో ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రాజంపేట మండలం జియో ట్యాగింగ్ అంశంలో వెనకబడి ఉండడంపై ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా సమీక్షించి వెనుకబాటు గల కారణాలను అడిగి తెలుసుకొని, తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. అలాగే బిఎల్, ఎల్ఎల్, ఆర్ఎల్, ఆర్సీ వారీగా ప్రగతిని సమీక్షించారు. ప్రతి వారం స్టేజి వారీగా ప్రగతి సాధించాలన్నారు. గృహ నిర్మాణ ప్రగతిపై రెండు రోజులకు ఒకసారి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించాలని ఎంపీడీఓకు సూచించారు. ఇళ్ల నిర్మించుకోవడంలో ఎవరికైనా ఆర్థిక సమస్య ఉంటే మహిళా సంఘాలలో వారికి రుణాలు ఇప్పించాలన్నారు. ఒకవేళ ఇప్పటికే రుణం పొంది

4లో

## మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

.. కోర్టు ఆదేశాల మేరకే పెద్దమ్మ గుడి దగ్గర రూముల తొలగింపు కమిషనర్ మల్లికార్జున

**ప్రొద్దుటూరు, నవంబర్ 13, ప్రభాతవార్త**



మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని తక్షణమే తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల తో మాట్లాడుతూ ప్రొద్దుటూరు తాత్కాలిక కూరగాయల మార్కెట్ సమీపంలోని పెద్దమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన రూములు కోర్టు ఆదేశాల మేరకే తొలగించామని స్పష్టం చేశారు. ఈ రూములు తొలగించాలని గత కమిషనర్ నోటీసులు జారీ చేయగా, సుధాకర్ అనే వ్యక్తి హైకోర్టు ను ఆశ్రయించారని, కోర్టు ఎన్ క్రోచ్ మెంట్ నోటీసుకు ఆయనే వివరణ ఇవ్వాలని ఆదేశించిందని, వివరణ రాని పక్షంలో 8 వారాలలో గా తొలగించాలని తమకు ఆదేశాలు జారీ చేశారని వివరించారు. సుధాకర్ అనే వ్యక్తి తమకు పెద్దమ్మ గుడి ముందు వున్న ప్రాంతం మున్సిపాలిటీ దని తెలియదని, జూటూరు కళాక్షేత్రం వారిదని భావించి వారి అనుమతితో రూములు గత 14 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశామని వివరించారు. తాము పెద్దమ్మ గుడి ని వదిలేసి రూములు తొలగించామని తెలిపారు.





## ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలసిన గుడిసెలు

: రెవెన్యూ, పోలీసు యంత్రాంగం చొరవతో తొలగింపు : ఇది టీడీపీ నాయకుల కుట్ర అని ఓ మహిళ ఆవేద

**బద్వేలు, నవంబర్ 13 (ప్రభాతవార్త):** పట్టణంలో రోజురోజుకు ఆమ్రణలు పెరిగిపోవడంతో ఇటు రెవెన్యూ, పోలీసుయంత్రాగానికి తలనొప్పిగా మారింది. నిన్నటి వరకు ఆక్రమణలు అంటే భయపడే కబ్జాదారులకు నేడు ఆక్రమణలుఎక్కడ చేపట్టాలి, ఎలా చేపట్టాలని పథకాలు రూపొందిస్తున్నారు. బద్వేలు, గోపవరం రెవెన్యూ పరిధిలో వందల ఎకరాలుప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ వాటిని కాపాడుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన కబ్జాదారులుఆక్రమణలకు పథకాలు రూపొందిస్తున్నారు. ఒక్క ప్రభుత్వ భూమికి కూడా హెచ్చరిక బోర్డు లేకపోవడం, ఎవరో ఒకరి ఆధీనంలోఉండడం వలన ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పట్టణంలోని శివాలయం వెనుకబాగానా ఉన్న మడకలవారిపల్లె సర్వేనెంబరు 812లో 93 ఎకరాలు భూమితోపాటు కొండ కూడా ఉండడంతో కొంతమంది కన్నేసి దానిని ఆక్రమించేందుకుయత్నించారు. ఇందులో భాగంగా అక్కడ గుడిసెలు కూడా వేస్తుండడంతో గోపవరం తహశీల్దారు త్రిభువన్ రెడ్డి,పట్టనఅర్బన ే సీఐ రాజగోపాల్ , పోలీసు సిబ్బందితో సంఘటనా స్తలానికి చేరుకున్నారు. ఆక్రమణలన్ని తొలగించారు.ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ 812 సర్వేనెంబరులో ఎవరు ఆక్రమణలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వ భూమి 93 ఎకరాలు ఉందని, కొంతమంది ఇక్కడ గుడిసెలు వేస్తుండగా వాటిని తొలగించి హెచ్చరికబోర్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎవరైన అర్హులైన నిరుపేదలు ఉంటే ఆధార్ కార్డు, రేషన్‌కార్డు తీసుకుని తహశీల్దారు కార్యాలయానికివస్తే వారికి గృహాలు మంజూరు తామేమంజూరు చేస్తామని అలా కాదని ఎక్కడపడితే అక్కడ ప్రభుత్వ భూములు

**ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.**



ఇది ముమ్మాటికీ టీడీపీ నాయకుల కుట్రే : ఈ ఆక్రమణల వెనుక ఓ మాజీ మున్సిపల్ చైర్మన్ హస్తం ఉందని మా భూమిపై కన్నేసిఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఓ మహిళ ఆవేదన చెందింది. 2002లో నాకు అధికారులు ఏక్సాన్ అనుమతి ఇచ్చారని, అయినప్పటికీ పథకం ప్రకారం ఇక్కడ గుడిసెలు వేయించి మా భూమికే ఎసురుపెట్టాలని ఓ టీడీపీనాయకుడు కుట్రపన్నాడని ఆ మహిళ అధికారులకు వివరించింది. అయితే ఈ భూమిలో ఎవరు అడుగుపెట్టినాచర్యలు తప్పవని తహశీల్దారు హెచ్చరించారు.

### పులివెందులలో పర్యటించిన జిల్లా కలెక్టరు

## అరటిశీతల గిడ్డంగి, ప్రాసెసింగ్ యూనిట్‌ల పరిశీలన

- ఘన స్వాగతం పలికిన తెదేపా నాయకులు వెంకటరామిరెడ్డి
- పలు సమస్యలపై వినతులు అందించిన తెదేపా నాయకులు, మున్సిపల్ చైర్మన్



**పులివెందుల, నవంబరు 13, ప్రభాతవార్త ః** పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల మున్సిపాలిటీ, వేముల మండలంలో జిల్లా కలెక్టరు చెరుకూరి శ్రీధర్ పర్యటించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత ఊరైన పులివెందులలో పర్యటించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. బుధవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె వద్ద ఉన్న అరటిశీతల గిడ్డంగి, అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. అంతకుముందు శీతలగిడ్డంగి వద్దకు వచ్చిన జిల్లా కలెక్టరుకు తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, తన అనుచరులతో కలిసి ఘన స్వాగతం పలికారు. గిడ్డంగిని వెంటనే వినియోగంలోకి తెచ్చి ఈ ప్రాంత రైతులకు మేలు చేకూర్చాలని తెదేపా నాయకులు కోరారు. ఈ యూనిట్ వద్ద రైతులకు ఎంతమేరకు ప్రయోగం కలుగుతుందన్న విషయాలపై సంబంధిత రైతులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టరు ఆరా తీశారు. మార్కెటింగ్, దిగుబడి, ఆదాయాలు, అరటి స్టోరేజ్ విధానం, ఎగుమతులు, తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఆ దిశగా ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అమలయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో భానుశ్రీ, తహసీల్దారు నజీర్‌బాషా, వ్యవసాయ అధికారులు, పులివెందుల టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డితో పాటు పలు శాఖలకు సంబంధించిన అధికారులు, రైతులు పాల్గొన్నారు.

**- మున్సిపల్ గ్రామాల సమస్యలపై వినతిపత్రం అందించిన మద్దూరి ః** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురం, బ్రాహ్మణపల్లె, ఉలిమెళ్ల, చిన్నరంగాపురం, వెలమవారిపల్లె, వెంకటాపురంలో యూజీడీ పనులు చాలా పెండింగ్‌లో ఉండడం వల్ల అస్తవ్యస్తంగా ఉందని, వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుని ప్రజలకు సౌకర్యం కల్పించాలని వెంకటరామిరెడ్డి జిల్లా కలెక్టరును కోరారు. పట్టణ పరిధిలోని శ్రీరామహాల్‌రోడ్డు, పాల్‌రెడ్డి ఫంక్షన్‌హాల్ నుండి ముదిగుబ్బ సర్కిల్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఎంక్రోచ్‌మెంట్ అయి పరిహారం అందిందని, కానీ రోడ్డు ఉపయోగంలోకి రాలేదన్నారు. ప్రతి రోజు ఈ రోడ్డు మీద ట్రాఫిక్ సమస్య తీవ్రమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిధులు కేటాయించి ప్రజలకు సౌకర్యం కల్పించాలన్నారు. పులివెందుల మండల పరిధిలోని పోలేరమ్మ గంగమ్మ దేవాలయం నుండి ఇ.కొత్తపల్లె సబ్‌స్టేషన్ వరకు కొత్త రోడ్డు వేయించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

**- పులివెందుల అభివృద్ధికి సహకరించండి ః** పులివెందుల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టరు చెరుకూరి శ్రీధర్‌ను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, కౌన్సిలర్లు కలిశారు. కలెక్టరు దృష్టికి పలు సమస్యలను విన్నవించారు. కూటమి ప్రభుత్వం పాడాను రద్దు చేయడంతో పులివెందుల మున్సిపాలిటీలో వాటర్‌గ్రిడ్ పనులు నిలిచిపోయాయన్నారు. అలాగే రోడ్లు, కొన్ని ముఖ్యమైన అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. సమస్యలు విన్న కలెక్టరు వీటిని పరిశీలిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు పార్నపల్లె కిషోర్, ఖాదర్‌బాషా, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన=



## కరెంట్ ట్రాన్సార్మంలో వైరు చోరీ



**ముద్దనూరు. నవంబర్ 13. ప్రభాతవార్త:**
మండలంలోని నల్లబల్లి గ్రామ సమీపంలో ఉన్న దోబీ ఘాటు దగ్గర నీటి కొరకు బోరు దగ్గర ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫరమును బుధవారం రాత్రి పగలగొట్టి దొంగలు వైరు చోరీ చేయడం జరిగిందని కరెంట్ ఏఈ శ్రీనివాస రాజవర్మ తెలిపారు. ఏఈ తెలిపిన వివరాల మేరకు గురువారం నాడు ముద్దనూరు పోలీస్ స్టేషన్ నందు సిఐ దస్తగిరికి ఫిర్యాదు చేయగా ఘటనా స్థలానికి సిఐ పరిశీలించి దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వాల్ పోస్టర్లు విడుదల,

## మైదుకూరు గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాసరావు,



**మైదుకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:**
మైదుకూరు శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ వారోత్సవా లను నవంబర్ 14 నుండి నవంబర్ 20 వరకు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాసరావు గ్రంథాలయ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. 14112024 వ తేదీ గురువారం నెహ్రూ పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుంది. 1511 2024వ తేదీ శుక్రవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుంది. 161124 తేదీన శనివారం హై స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరుగుతుంది. 171124వ తేదీ ఆదివారం మైదుకూరు శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ ఉద్యమ నాయకులు గురించి స్మరించుకోవడం జరుగుతుంది. 18112024 వ తేదీ సోమవారం మైదుకూరు హైస్కూల్స్ నందు వకృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. 19112024వ తేదీ మంగళవారం మహిళా దినోత్సవ సందర్భంగా ఇందిరాగాంధీ పటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరుగుతుంది. 20112024 తేదీ బుధవారం గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది అని గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాసరావు తెలియజేశారు.

## ఇరుముడితో శబరిమలకు పాదయాత్ర



**ముద్దనూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:** మండలంలోని బొందలకుంట గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు బుధవారం నాడు బసవేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి శబరిమలైకి కాలినడకన బయలుదేరారు. శబరిమలై కి చేరుకోవడానికి 25 రోజులు పడుతుందని పాదయాత్రగా స్వామి వారిని దర్శించుకోవడం ఇది రెండవసారి అని అయ్యప్ప భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్యేలు 11మందిని బర్తరఫ్ చేయాలి

### జనసేన నాయకులు మైఫోర్స్ మహేష్




**మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :**
ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీకి హాజరు కాని వైసిపికి చెందిన 11మంది ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేయాలని జనసేన నాయకులు మైఫోర్స్ మహేష్ తెలిపారు. బుధవారం సబ్‌కలెక్టరేట్‌కార్యాలయం ఎదుట జనసేన నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సబ్‌కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించి అసెంబ్లీకి హాజరుకాని వైకాపా ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్నారు. లక్షలాది మంది ప్రజల చేత ఎమ్మెల్యేలుగా రాజ్యాంగబద్దంగా ఎన్నికై అసెంబ్లీకి వెళ్ళని వీరిని సస్పెండ్‌చేయాలన్నారు. వీరి నియోజకవర్గాల్లో మళ్ళీ ఎన్నికలునిర్వహించి నూతన ఎమ్మెల్యేలను ఎన్నుకునే అవకాశం ప్రజలకు ఇవ్వాలన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు కూడా స్పందించి తమ పదవులకు రాజీనామాలుచేయాలన్నారు. ముఖ్యంగా రాజంపేట, పుంగనూరు, తంబళ్లపల్లె ఎమ్మెల్యేలు తక్షణం రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన అధ్యక్షులు అమరనారాయణ, తంబళ్లపల్లె జనసేన నాయకులు మల్లికార్జున, మదనపల్లెనియోజకవర్గ నాయకులు సందీప్‌రెడ్డి, జగదీష్, చిరంజీవి,శంకర్, అప్సర్, మనోజ్, దేవేంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్ బధిరురాలుకు వైభవంగా వివాహం

**పచ్చని తోరణాలతో వెలుగుస్కూల్ అలంకరణ**



**మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :**
వెలుగుస్కూల్‌లో ఉన్న బధిరురాలుకు మరియమ్మాల్‌కు వైభవంగా వివాహం జరిపించారు. ఆరేళ్ళ క్రితం తిరుపతికి చెందిన చైల్డ్ వేల్ఫేర్ కమిటి వారు బధిరురాలైన 15ఏళ్ళ బాలికను ఆరేళ్ళ క్రితం వెలుగు ప్రత్యేక పాఠశాలలో చేర్పించారు. ఈమె ఇక్కడే విద్యాబుద్దిలతో పాటు ఒకేషనల్ ట్రైనింగ్ ద్వారా నైపుణ్యాన్ని నేర్పించారు. ఇటీవల ఈమె వెలుగు సంస్థ నుండి అదృశ్యమైంది. అయితే ఆచూకి తెలుసుకొని ఆమెను మళ్లీ వెలుగు స్కూల్‌కు రప్పించి రూరల్ మండలం వేంపల్లి గ్రామం, బండకాడపల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు లక్ష్మీప్రసాద్‌తో వివాహం నిశ్చయించారు. వీరి ఇద్దరికి అమ్మచెరువుమిట్టలోని అరివేణి పంక్షన్‌హాలు నందు బుధవారం రిపష్షన్, గురువారం తెల్లవారుజామున 3గంటల నుంచి 4గంటల మధ్య వివాహం జరిపేందుకు నిశ్చయించారు. వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, ఈ వివాహమహోత్సవాన్ని వైభవంగా జరిపించారు. బధిరురాలైన ఆమెకు వెలుగుస్కూల్‌లోనే విద్యాబుద్దులు నేర్పించి వివాహం చేయడం పట్ల వెలుగుస్కూల్ సెక్రటరీని పలువురు అభినందించారు. వెలుగుస్కూల్‌లోనే వివాహ పందిళ్ళు, పచ్చతోరణాలతో పెళ్లికుమార్తెగా చేసి ఘనంగా పెళ్ళి జరిపించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వెలుగుసిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలో సిటిఎంక్రాస్, పట్టణంలోని చిత్తూరుబస్టాండు, నీరుగట్టువారిపల్లెలో గత నాలుగు రోజులుగా టిడిపి సభ్యత్వం నమోదుకార్యక్రమం ముమ్మరంగా చేపట్టింది. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నారు. సిటిఎం క్రాస్‌నందు టిడిపి సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జ్ చల్లా నరసింహులు, రెడ్డిరామ్‌ప్రసాద్, చల్లా శ్రీనివాసులు, శంకర్‌రెడ్డి, వెంకటేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోంది. అదే విధంగా చిత్తూరు బస్టాండులో దాదు, నాగమణిలు టిడిపి సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి:సిడిపిఓ సుజాత



**మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :**
బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని శిశుసంక్షేమ శాఖ అధికారి(సిడిపిఓ) సుజాత తెలిపారు. బుధవారం మదనపల్లె మున్సిపాలిటి పరిధిలోని బాపూజి మున్సిపల్ హైస్కూల్ నందు వందరోజుల అవైర్‌నెస్ ప్రోగ్రామ్‌లో భాగంగా పిల్లలకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సిడిపిఓ మాట్లాడతూ వ్యక్తిగత పరిశుభ్రత, బాలల హక్కులు, టోల్‌ఫ్రీ నెంబర్ గురించి తెలిపారు. బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలు, అనర్థాల గురించి అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ ఎస్.శాంతమ్మ మాట్లాడుతూ ఆడపిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి తెలిపారు. ఎంఎస్‌కె మెబీనా బాలల హక్కుల గురించి తెలియజేశారు. పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ రామ్మూర్తి మాట్లాడుతూ బాలికలు స్త్రీల పట్ల జరిగే అఘాయిత్యాల గురించి తెలిపారు. అఘాయిత్యాలు జరిగినపుడు మానసిక ధైర్యంతో ఎదుర్కొని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ టీచర్స్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాద్యతలువిశ్మరిచారని ఎంపిడివోపై చిందులేసిన ఎంపిపిపూర్ణచంద్రిక

## ఇరువర్గాలమద్య ఘర్షణవాతావరణం



**పెద్దమండ్యం నవంబర్ 13 ప్రభాతవార్త**
మండలఎంపిపి భాద్యతలను విస్మరించి ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరిస్తు న్నారని ఎంపిడివో శ్రీధర్‌రావ్‌పై ఎంపిపి పూర్ణచంద్రిక చిందులు తొక్కారు. మనము ప్రజాస్వామ్మంలో ఉన్నాముబాద్యతాయుతంగావిధులు ర్వహించడంలో పూర్తిగావిఫలం అయ్యారనిమండిపడ్డారు. ప్రతిమూడునెలలకు ఒకసారిజరగాల్సిన మండలసమావేశాన్నిగతరెండుమార్లువివిదకారణాలతో వాయిదావేశారని ప్రభుత్వంమారిన ఓత మాత్రాచట్టప్రకారం సమావేశాలు నిర్వహించడంలేదని మాపదవీకాలం ఇంకాఉన్నప్పటికి అధికారపార్టీకి కొమ్ముకాస్తున్నారనినిలదీశారు. మంగళవారంసర్వసభ్య సమావేశంనిర్వహించాలని ఎంపిపికోరడంతో బుధవారం13నసమావేవం ఏర్పాటుకు అందరుఅధికారులకు ప్రజాప్రతినిధులకు సమా చారంఅందించారు. అయితేఆసె ంబ్లీ సమావేశాలుజరుగుతున్న సమయంలో సమమావేశం నిర్వహించకూడదన్న విషయంగ్రహించి బుధవారంఉదయం సమావేశంవాయిదా వేస్తున్నట్లు అందిరికి సమాచారంఅందించారు. దీన్నిజీర్ణించుకోలేని వైసీపినాయకులు సమావేశంనిర్వహణకుపట్టుపట్టారు. అప్పటికే కూటమినేతలు గత5స ంవత్సరాలకాలంలోఏంఅభివృదిచేసి వెలగబెట్టారని సమావేశం నిర్వహిస్తారని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాలమద్య ఘర్షణవాతావరణంనెలకొంది. సిఐరాజారమేష్, ఎస్ఐలు లోకేష్‌రెడ్డి, పివిరమణ, సిబ్బంది అడ్డుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పిపంపారు. దీంతో మండలసమావేశం ముచ్చటగా మూడవసారి వాయిదాపడింది.

## కూటమి ప్రభుత్వంలో మహిళా పోలీసులకు న్యాయం : నందిని



**మదనపల్లెక్రైం, నవంబర్ 13 ప్రభాతవార్త :**
కూటమి ప్రభుత్వంలో సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు మహిళా పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నందిని, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాయత్రి పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె పట్టణంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం మహిళా పోలీసుల పరిస్థితి ప్రశ్నార్థకంగనా మారిందన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత తమ శాఖను గాడిలో పెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బ్రహ్మంగారి జయంతి సందర్భంగా తమిళనాడు ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**బ్రహ్మంగారిమఠం, నవంబర్13 (ప్రభాతవార్త):**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో తమిళనాడుట్రస్ట్ ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామి 416వ జయంతి సందర్బంగా బుధవారం అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఇందులో భాగంగా రుచికరమైన వంటకాలతో చేపట్టిన విందును భక్తులు ఆస్వాదించారు. అలాగే అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమానికి హాజరైన భక్తులను దృష్టిలో ఉంచుకుని ట్రస్ట్ చైర్మన్ జయరామన్, కోశాధికారి సుందర్‌రాజన్, సెక్రటరీ రవిచంద్రన్‌లు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి జయంతి సందర్భంగా గత 11 సంవత్సరాలు ఈ అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమం చేపట్టేందుకు తాము సిద్దంగాఉన్నామన్నారు. స్వామివారి కృపతోనే తాము ఈ కార్యక్రమం చేపట్టగలుగుతున్నామని, మున్ముందు రోజులలోనుఈ కార్యక్రమం ఇలాగే కొనసాగించేందుకు తమ శక్తిమేర కృషిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదానం స్వీకరించడం తమకెంతో ఆనందాన్నిచ్చిందన్నారు.

## ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ చైర్మన్ మర్రెడ్డిని కలిసిన తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతంరెడ్డి



**గాలివీడు, నవంబర్ 13(ప్రభాతవార్త):**
ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ ఛైర్మన్‌గా నియమితులైన మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డిని గాలివీడు మండలానికి చెందిన తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతంరెడ్డి వెంకటశివారెడ్డి ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఇప్పటికే మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడుగా ఉంటూ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ ఛైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఛైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత మంత్రి నారా లోకేష్, మంత్రి రాంప్రసాద్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి అడగకుండానే ఊహించని విధంగా అత్యున్నత పదవులు వస్తాయని తెలుగుదేశం పార్టీ మరోసారి రుజువు చేసిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు, మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డిల సూచన మేరకు పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు చురుకుగా కొనసాగిస్తునా ్నమని అన్నారు.

## అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న



**వాల్మీకిపురం, నవంబరు 13 ప్రభాతవార్త:**
సమాజంలో ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వారి ప్రాణాలకు పున:జన్మ వచ్చినట్లేనని సామాజిక సేవకురాలు సాగుబడి లావణ్యరెడ్డి అన్నారు. బుధవారం వెల్వేషర్సు స్వచ్ఛంద సంస్థ సహకారంతో స్థానిక గంగమ్మ గుడి వీధిలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బుధవారం పుట్టినరోజు జరుపుకున్నవారందరికి మంచి జరగాలన్న ఉద్దేశ్యంతో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఫ్రెండ్స్ టూ సపోర్టు వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లను సందర్శించడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి దేశ వ్యాప్తంగా ఏ ప్రాంతంలోనైనా రక్తాన్ని పొందవచ్చునని సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ భార్గవ్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది , సాగుబడి ఆనందరెడ్డి, కార్తికేయ రెడ్డి, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కషిచేయండి



**వాల్మీకిపురం, నవంబరు 13 ప్రభాతవార్త:**
జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా న్యాయవాధులు కలిసి కట్టుగా పనిచేయాలని స్థానిక జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి గురు అరవింద్ అన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయలోక్ అదాలత్ నిర్వహణపై న్యాయవాధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ డిసెంబరు 14వ తేదీ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈలోక్ అదాలత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే దిశగా ముందుకెళ్లాలని సూచించారు. కక్షిదారులకు అవగాహన కల్పించి ఇరు వర్గాలను రాజీ అయ్యేవిధంగా అవగాహనలు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏజీపీ అశోక్‌కుమార్‌రెడ్డి, న్యాయవాధులు విభాకర్‌రెడ్డి రమణ, వెంకటరమణారెడ్డి , చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దపూజ కార్యక్రమం



**వాల్మీకిపురం, నవంబరు 13 ప్రభాతవార్త:**
పట్టణంలోని కోనేటి వీధిలో వెలసిన శ్రీశబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేకంగా నిర్వహించే పెద్దపూజ కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై నిత్యసేవలా అనంతరం అయ్యప్పస్వామివారికి పంచామతాభిషేకం, శాంతి హోమాలు, అంబలం పూజ, పడిపూజ తదుపరి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో ముస్తాబైన స్వామివారిని పుష్పపల్లకిలో అధిరోహించి పుష్పపల్లకిపై విహరించారు. అనంతం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సారాబాయ్ స్పేస్‌సెంటర్ విశ్వం విద్యార్థులు సందర్శన



**కురబలకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :**
అంగళ్ళు వద్ద ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విక్రం సారాబాయ్ స్పేస్ సెంటర్‌ను సందర్శించారు. ఈసిఈ విద్యార్థులు ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ సెంటర్‌ను సందర్శించడంతో అవగాహనను పెంచుకొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డక్టార్ రమణారెడ్డి తెలిపారు. ఆ సెంటర్‌లో విద్యార్థులు రాకెట్ నిర్మాణం, ఉపగ్రహాల ప్రయోగాలు, భవిష్యత్తు అంతరిక్ష ప్రాజెక్టులో మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి సమగ్ర అవగాహనను పొందాలని ఆయన తెలిపారు. ప్రాజెక్టులోని లేబరేటరీలు రాకెట్ అసెంబ్లీ యూనిట్లు, పరీక్షా కేంద్రాలను సందర్శించి ప్రాక్టికల్స్‌పై అవగాహన పెంచుకోవడానికి తద్వారా పరిజ్ఞానం పొందేందుకు వీలు కలిగిందన్నారు. విద్యార్థులు ఇలాంటి సెంటర్ల సందర్శన వల్ల భవిష్యత్తు అభివృద్ధికి మరింత నైపుణ్యం పెంపొందించేందుకు దోహదం పడుతుందని ఆయన తెలిపారు.

## విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో నేడు క్యాంపస్ ఇంటర్వ్యూలు

**కురబలకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :**
మండలంలో అంగళ్ళుకు సమీపాన ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణారెడ్డి తెలిపారు. బెంగుళూరుకు చెందిన ఎడుస్టేషన్‌నిర్వహించే ఈ ప్రాంగణ ఎంపికలకు ఎంబిఏ, బిటెక్ విద్యార్థులు పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులు బిజినెస్ డెవలప్‌మెంటు అసోసియేట్‌గా పనిచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన తెలిపారు.

## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**కురబలకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కురబలకోటలోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం నుంచి నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. 14న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం, 15న పుస్తక ప్రదర్శన, 16న జడ్పిహైస్కూల్ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, 17న 6,7వ తరగతులకు మ్యూజికల్ చైర్స్, 18న 8,9వ తరగతులకు వ్యాసరచన పోటీలు, 19 ప్రసంగం, 9,10వ తరగతులకు మహిలా సాధికారత, 20న గ్రంథాలయ ముగింపు వేడుకలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పై కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రతిభ కనపరచిన వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## సిసి రోడ్ల నిర్మాణాల్లో నాణ్యత పెంచాలి



**కురబలకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :**
సిసి రోడ్ల నిర్మాణాలో నాణ్యత పెంచాలని జిల్లా డ్వామా పీడి వెంకటరత్నం అన్నారు. బుధవారం కురబలకోట మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం కింద వేస్తున్న సిసిరోడ్లు, డ్రైనేజిలు తదితర పనులను ఆయన పరిశీలించారు. నాణ్యత ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఏపిఓ వెంకటేష్, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

## కరెంటు షాక్‌తో కార్పెంటర్‌కు తీవ్రగాయాలు

**నిమ్మనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :**
కరెంటు షాక్‌తోన కార్పెంటర్ తీవ్రంగా గాయపడ్డ ఘటన మంగళవారం రాత్రి నిమ్మనపల్లె మండలంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని గారబురుజు గొళ్ళపల్లెకుచెందిన కార్పెంటర్ చెన్నకేశవ(25) రోజుమాదిరి భవన నిర్మాణ పనులు చేస్తుండగా యంత్రానికి విద్యుత్ సరఫరా వచ్చి షాక్‌కొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబీకులు బాధితునికి స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రుయాకు తరలించారు.

## నేటినుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**మదనపల్లెక్రైం, నవంబర్ 13 ప్రభాతవార్త :**
మదనపల్లె శాఖ గ్రంథాలయంలో ఈనెల 14నుంచి 57వ గ్రంథాలయ వారత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి వసంతకుమారి తెలిపారు. 15న పుస్తక ప్రదర్శన, 16న పాఠశాలల్లో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, 17న ఆటల పోటీలు, 18న వ్యాసరచన పోటీలు, 19న వకృత్వ పోటీనలు నిర్వహిస్తామన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు 20న అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులు ఇస్తామన్నారు.

## నిమోనియా రహిత బాల్యాన్ని ఆశిద్దాం



**పీలేరు, నవంబరు 13 ప్రభాతవార్త: 0-5** సంవత్సరాల లోపు చిన్నారులకు సంక్రమించే వ్యాధుల్లో నిమోనియా ఒకటి, మనం నిమోనియా రహిత బాల్యాన్ని ఆశించి నివారణకు కషిచేద్దామని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. బుధవారం పీలేరులో నిర్వహించిన చిన్నపిల్లలు, గర్భిణీస్త్రీల వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని డీఐఓ ఉషశ్రీ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె రికార్డులు, టీకాల కేంద్రం నిర్వహణ, సాధించిన లక్ష్యాలు, ఆన్‌లైన్ నమోదులను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు సూచించారు. నిమోనియా వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాల గురించి గర్భిణీలకు, పాలిచ్చు తల్లులకు ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఈ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎమ్ విజయకుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గత5సంవత్సరల్లోఏంఅభివృద్ధిచేశారనిసమావేశం నిర్వహిస్తున్నారు. టిడిపిమాజిజిల్లా ఉపాధ్యక్షులు....విశ్వనాధరెడ్డి



**పెద్దమండ్యం నవంబర్ 13 ప్రభాతవార్త**
గత5సంవత్సరాలు అధికారంలో ఉండిఏం అబివృద్దిచేశారని ఈమండలసమావేశం నిర్వహి స్తున్నారంటూ తెలుగుదేశంపార్టీమాజీజిల్లాఉపాద్యక్షులు విశ్వనాథరెడ్డి అన్నారు. బుధవారం జరగాల్సినమండ లసర్వసభ్య సమావేశం వాయిదాపడింది. దీంతోవైసీపినాయకులు సమావేశం నిర్వహించాలని పట్టుపట్టడంతో కూటమినా యకులు జరగనీయ్యకుండా అడ్డుకున్నారు. దీంతోకొంత ఉద్రిక్తవాతావరణం నెలకోంది. గతవైజీపిపాలనలోఅరాచకపాలనలోదౌర్జన్యాలు, దోపిడీలు, కక్షసాధింపులు, భూకబ్జాలుఅక్రమకేసులు, ఇసుక, లిక్కర్‌మాఫియా ల్లో లక్షలకోట్లుదోచుకునిరాష్ట్రాన్నిఅప్పులపాలుచేసి పంచాయితీనిధులు దారిమళ్ళించి అభివృద్దేలేకుండా చేసిందిచాలకా ఇంకాఏంవోరగబెట్టాలని సమావేశం నిర్వహిస్తారనిఆవేదనవ్యక్తంచేశారు

## ఎస్సీ కార్పోరేషన్‌కు నిధులు కేటాయించడంపై మాలమహానాడు నాయకులు హర్షం




**పీలేరు, నవంబరు 13 ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని వాల్మీకిపురం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు మండల అద్యక్షులు రెడ్డిరామ్, వీరభద్రయ్యలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పోరేషన్ పథకాలను నిర్వీర్యం చేశారు. మేమందరం ఐదు సంవత్సరాలుగా వెనుకబడి ఉన్నాము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడుగారు ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ కార్పోరేషన్‌కి నిధులు కేటాయించడం చాలా సంతోషదాయకమన్నారు. రూ.18400 కోట్లు ఎస్సీ కార్పోరేషన్‌కు కేటాయించడం సంతోషదాయకం నారా చంద్రబాబు నాయుడు హయాంలోనే ఎస్సీలకు భద్రత ఉంటుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబునాయుడు గారికి కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వాల్మీకిపురం మండలాధ్యక్షులు రెడ్డిరామ్, శ్రీనివాసులు, గురుమూర్తి, రాజన్న, కేశవ, వెంకటరమణ, లక్ష్మీనారాయణ ప్రసాద్, నరసింహులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

ప్రొద్దుటూరు, నవంబర్ 13, ప్రభాతవార్త :



ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ప్రొద్దుటూరు మెయిన్ బ్రాంచి ఆధ్వర్యంలో కల్లూరు గ్రామంలో బుధవారం బ్యాంకులో ఉన్నటువంటి స్కీమ్స్ గురించి పథకాల గురించి రుణాల గురించి ప్రధానమంత్రి పెట్టినటువంటి ఇన్సూరెన్స్ పథకాల గురించి పిఎంఎస్ బివై, పిఎంజెజెబివై, పిఎంఏపివై, లోన్స్ గురించి డిజిటల్ లావాదేవుల గురించి విఎంఆర్ రూరల్ అవేర్నెస్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం వారు మాటల ద్వారా ,పాటల ద్వారా, మ్యాజిక్ షో ద్వారా, గ్రామ ప్రజలకు చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ దినేష్ రెడ్డి, శివ, సందీప్, బ్యాంక్ సిబ్బంది, విఎంఆర్ రూరల్ ఫోక్ ఆర్ట్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం వెంకటేష్ (మెజీషియన్), మహేష్(డప్పు), గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆధార్ తో ఎన్ పి సి ఐ అనుసంధానం కోసం ప్రత్యేక క్యాంపులు.

చిట్వేలి, నవంబర్ 13, ప్రభాతవార్త:



ప్రభుత్వం అందించే రాయితీలను లబ్ధిదారులు నేరుగా పొందడానికి అవసరమైన ఎన్పీసీఐ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఆధార్ అనుసంధాన ప్రక్రియ ప్రత్యేక క్యాంపులను గురువారం నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో మోహన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ నందు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన అకౌంట్ల ను ప్రారంభించి ఆధార్, మొబైల్ నెంబర్ ను ఎన్ పి సి ఐ తో అనుసంధానం చేస్తారని ఎంపీడీవో అన్నారు.కావున హెల్పర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది మీ పరిధిలోని ఆధార్ తో ఎన్పీసీఐ జత కానీ ప్రజలకు అవగాహన కల్పించి, ఈ డ్రైవ్ నందు నూతన ఖాతాలు తెరిపించి ఎన్పీసీఐ తో జత చేసుకునే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో మోహన్ సూచించారు.

## గోపాల్ ఇ స్కూల్ ఆధ్వర్యంలో భగవద్గీత పోటీలు



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 13, ప్రభాతవార్త : ప్రొద్దుటూరు ఇస్కాన్ మందిరం వారి సారధ్యంలో గోపాల్ ఇ స్కూల్ ఆధ్వర్యంలో భగవద్గీత పోటీలు నిర్వహిస్తున్నామని ప్రొద్దుటూరు ఇస్కాన్ ప్రతినిధులు షబరీస్, రామ్మోహన్, రాధా పాద ప్రభు తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు భగవద్గీత పోటీలు నిర్వహిస్తున్నామని, రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 21వ తేదీ లోపు చేసుకోవాలని, డిసెంబర్ 1న తొలి టెస్ట్ నిర్వహించి, 15 శ్లోకాలు చదివిన విద్యార్థులను రెండవ రౌండ్ కు ఎంపిక చేస్తామని, రెండవ పోటీ డిసెంబర్ 8న 30 శ్లోకాలు భావాలతో చెప్పాలని వివరించారు. ఇరువురికి సమానమైన మార్కులు వస్తే లక్కీ డ్రా వుంటుందని తెలిపారు. గెలుపొందిన వారికి 10,000, 5,000, 2,500 ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి గా అందిస్తామని, 1000 ముగ్గురికి కన్సొలేషన్ బహుమతి అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 8520027510, 6303474393 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## 23న నీటి సంఘం ఎన్నికలు అట్లూరుఇంచార్జ్ తాసిల్దార్ శిరీష

అట్లూరు, నవంబర్ 13, ప్రభాత వార్త:



మండల పరిధిలోని గ్రామపంచాయతీలలోని గ్రామాలలో ఈనెల 23న సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు అట్లూరు ఇంచార్జ్ తాసిల్దార్ శిరీష తెలిపారు. బుధవారం ఆమె స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆమెమాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల సందర్భంగా ఓటరు జాబితాలను సరిచూసుకోవాలని తెలిపారు. 23న మండల పరిధిలోని 11 చెరువు 1 7 9 8 ఎకరాల ఆయకట్టు రైతులకు సంబంధించి సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగునీటి సంఘం ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా రెవిన్యూ కార్యాలయం, ఆయా గ్రామాల సచివాలయాలు, ఆయా పంచాయితీ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నాని, దొరబాబు, సుబ్బన్న, వెంకట సుబ్బమ్మ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరమణ సీనియర్ అసిస్టెంట్ వేణు కొండయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

అట్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:

57వ గ్రంథాలయ వారోత్సవాలను మండలం లో నేటి 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలనునిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వాల్ పోస్టులను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అశ్వర్థారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ యాదవ్, గ్రంథాలయం పాఠకులు మస్తాన్ లుచే గోడపత్రాలను ఆవిష్కరించారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను గ్రంథాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెల మనుగడకు ఉమ్మడి వనరులే జీవనాడి.

అట్లూరు నవంబర్ 13, ప్రభాతవార్త :

మండల స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సమావేశము ఉపాధి హామీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి 21 గ్రామాలకు సంబంధించిన ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సమావేశంలో ఫౌండేషన్ ఫర్,ఎకలాజికల్, సెక్యూరిటీ సంస్థ జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి వనరులు అయినటువంటి రెవిన్యూ కొండలు,గుట్టలు, వాగులు వంకలు, చెరువులు మొదలగునవి. వీటిని అభివృద్ధి చేసుకొని సంరక్షించుకునే బాధ్యత మన అందరిదీ. ఇవి అభివృద్ధి జరగకుంటే సకాలంలో వర్షాలు పడక వ్యవసాయం, పశుపోషణ కుంటుపడి జీవనదారం దెబ్బ తింటాయని అయన అన్నారు. యమ్. జి. ఎన్. ఆర్. ఇ. జి. ఎస్( మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) ఎపి. ఓ. జయచంద్ర మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మన గ్రామాల కు అనేక రకాలయిన పనులు వచ్చాయి వాటిని గ్రామస్తులు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. అలాగే ఇ.సిసుధాకర్మాట్లాడుతూ వర్షాకాలంలో మొక్కలు నాటించి అభివృద్ధి చేస్తే భవిషత్ తరాలకు అందించిన వారం అవుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఆర్. ఇ. జి. ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాకు ప్రభుత్వంఇచ్చినపట్ట భూమిని ఇప్పించాలి.

వీరబల్లి , నవంబర్ 13 , ప్రభాత వార్త:

మండలంలోని మట్టి పంచాయతీల4481 సర్వే నెంబర్లు 2.06 సెంట్లు భూమిని అదే పంచాయతీలో పత్తి రాజు గారి పల్లికి చెందిన రాఘవ రాజు సీతమ్మ భర్త కృష్ణంరాజు పేరుతో 2023 సంవత్సరంలో ప్రభుత్వ భూమిని రెవెన్యూ వారు పట్టా ఇచ్చినారు. సబ్ డివిజన్ కూడా చేసి ఇవ్వడం జరిగిందని సీతమ్మ తెలిపారు . ఆమె బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నా పేరుతో ప్రభుత్వమిచ్చిన పట్టా భూములకి చుట్టుపక్కల రైతులు రానివ్వకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంపై స్థానిక తాసిల్దార్ అయినా శ్రావణి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. అయినా నాకు ఇంతవరకు న్యాయం జరగలేదని వాపోయారు. నాకు ప్రభుత్వమిచ్చిన భూమి తప్ప మరొకటి లేదని నేను నిరుపేదరాలునని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని సాగు చేసుకొనుటకు అవకాశం కల్పించాలని ఆమె కోరుతున్నారు. అంతేకాక నా పైకి దౌర్జన్యంగా వస్తున్న చుట్టుపక్కల రైతులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## టారుముడుకులో కొలువుతీరిన వినాయకుడు

సుండుపల్లి, నవంబర్ 13, ప్రభాత వార్త:

అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం మాచిరెడ్డిగారిపల్లి గ్రామం కఠారుముడుకు

ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలని రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ సుగవాసిబాలసుబ్రమణ్యం అన్నారు.సుండుపల్లిమండలం మాచిరెడ్డిగారిపల్లి గ్రామం కటారుముడుకులో శ్రీవరసిద్ధివినాయక స్వామి విగ్రహ ప్రతిష్టసందర్భంగా గోవిందు వెంకటసుబ్బయ్య ఆహ్వానం మేరకు ముఖ్యఅతిధిగా రాజంపేటనియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం ఆలయంలోని విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలని,అప్పుడే సమాజం సన్మార్గంలో పయనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బిజెపి మండల, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీఎస్పీడీసీఎల్ కడప జిల్లా విజిలెన్స్ సీఐగా నరసింహారెడ్డి

కడప క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:



ఏపీఎస్పీడీసీఎల్ కడప జిల్లా విజిలెన్స్ సీఐగా బుధవారం నరసింహారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన ప్రొద్దుటూరు టుటౌన్, కడప చిన్నచౌకులో సీఐగా పనిచేశారు.

## పీబీసీ కాలువకు నీరు విడుదల చేస్తాం

### – బీటెక్ రవి, మునిరెడ్డిలకు రైతుల కృతజ్ఞతలు



వేంపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త : పులివెందుల బ్రాంచ్ కెనాల్ ద్వారా మండలంలోని పాములూరు, కత్తులూరు, అయ్యవారిపల్లె, అమ్మగారిపల్లె గ్రామాలకు రెండు రోజులోల సాగు, తాగునీటిని విడుదల చేస్తామని పీబీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని హనుమాన్ జంక్షన్ వద్ద టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. నీటిలభ్యత తగ్గి బోర్లు ఇంకిపోయాయని, దీంతో పంటలు దెబ్బతిని నష్టపోయే పరిస్థితి నెలకొందని కన్వీనరు రామమునిరెడ్డి ఇంజినీరింగ్ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన పీబీసీ నుండి కొత్తపల్లె చెరువుకు, అక్కడి నుండి కత్తులూరు, అమ్మగారిపల్లె కాలువకు నీరు విడుదల ఏచస్తామని రైతులకు హామీఇచ్చారు. వర్షపాతం తక్కువగా ఉందని, నీరు విడుదల ద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీటి శాతం పెరుగుతుందని ఇంజినీరింగ్ అధికారి తెలిపారు. అలాగే రైతు సమస్యలపై పరిష్కారం కోసం కృషి చేసిన టీడీపీ ఇనఛార్జి బీటెక్ రవి, కన్వీనరు రామమునిరెడ్డిలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చంద్ర ఓబుళరెడ్డి, నాగిరెడ్డి, గంగాధర్‌రెడ్డి, శివకేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున టీడీపీ సభ్యత్వ నమోదు

వేంపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త :



సూపర్6 పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డిజయరామిరెడ్డిపేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి బీటెక్ రవి ఆదేశాల మేరకు బుధవారం వేంపల్లెలో పెద్ద ఎత్తున టీడీపీ సభ్యత్వనమోదుకార్యక్రమంనిర్వహించారు. మహమ్మద్ షబ్బీర్, ఎస్పి జయచంద్రారెడ్డి, బాలస్వామిరెడ్డి, ఆర్వి రమేష్, నిమ్మకాయల దర్బార్, మల్లంగి భాస్కర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, తదితర నాయకులతో కలిసి వేంపల్లె పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. 200 సభ్యత్వాలు పూర్తి : వేంపల్లెలోని ప్రియాతోటలోని రెడ్డెయ్య కాలనీలో బుధవారం తెదేపా మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, రాజుల పవన్‌కుమార్ ఆధ్వర్యంలో 200 సభ్యత్వాలు పూర్తి చేశారు.

## అంగరంగ వైభవంగా పార్వతి, పరమేశ్వరుల కల్యాణం

### - కల్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎంపీ



పులివెందుల, నవంబరు 13, ప్రభాతవార్త : సింహాద్రిపురం మండలంలోని గురిజాల గ్రామ సమీపంలోని గురుకుంట క్షేత్రంలో శ్రీపార్వతి పరమేశ్వరుల కల్యానం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణ మండపాన్ని దొరసాని వెంకటేశ్వర్‌రెడ్డి కుమార్తె అనిషా ప్రారంభించారు. అనంతపురానికి చెందిన అర్చకులు రాజేష్‌శర్మ నేతృత్వంలో పేరం సుదర్శన్‌రెడ్డి, గౌరిలచే కల్యాణతంతు నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి గురిజాల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు గురుకుంట క్షేత్రంలోని ఆంజనేయస్వామి, శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి గురుకుంట క్షేత్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన కల్యాణ మండపం పూజలలో సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ మండపాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దారని, అందరికీ అందుబాటులో ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత ఆలయ కమిటీకీ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్‌పై అవగాహన



పులివెందుల రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త : తుమ్మలపల్లె యురేనియం ప్రాజెక్టు నందు బ్లాస్టింగ్ ప్రక్రియ, ఎక్స్‌ప్లోజివ్ నిల్వ, రవాణాకు సంబంధించి తగిన సలహాలు, సూచనల కార్యక్రమాన్ని డీజీఎంఎస్ కె.అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజరు సుమన్‌సర్కార్, ఏజంటు కిషోర్‌భగత్, మైన్ మేనేజరు బదవత్‌శ్రీను, తదితరులు పాల్గొన్నారు. బ్లాస్టింగ్ చేసే ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి వల్ల కలిగే ప్రమాదాలను నివారించేందుకు తగు సలహాలు ఇవ్వడమే కాకుండా తుమ్మలపల్లె మైన్‌లో జరుగుతున్న పనులను కూడా సందర్శించారు.

## పొలం పిలుస్తోంది పరిశీలించిన జిల్లా కలెక్టరు



వీరపునాయునిపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త : వీరపునాయునిపల్లె మండలం ఎస్.పాలగిరిలో బుధవారం జరుగుతున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు రామగంగిరెడ్డి సాగుచేసిన వేరుశెనగ పంటను పరిశీలించారు. వేరుశెనగ రకం, విత్తన మోతాదు, పంటకాలం, ధరల గురించి రైతుతో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే పక్షిస్థావరాలు, జిగురుఅట్టలు, పురుగుల నివారణ కషాయాలు, తదితర పద్ధతులు అవలంబిస్తున్నట్లు రైతు తెలిపారు. రైతులు అరటిపంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని, మార్కెటింగ్ సదుపాయం ఇంకా మెరుగు పరచాలని కోరారు. సామూహిక నీటికుంటను జిల్లా కలెక్టరు పరిశీలించారు. చీనీపంటను పరిశీలించి మార్కెటింగ్ సదుపాయం గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వర్‌రావు, జిల్లా ఉద్యాన అధికారి సుభాషిణి, జిల్లా సూక్ష్మనీటి పారుదల డైరెక్టరు వెంకటేశ్వర్‌రెడ్డి, పులివెందుల ఆర్డీవో భానుశ్రీ, కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, మండలాధ్యక్షులు రఘునాథరెడ్డి, తహసీల్దారు లక్ష్మిదేవి, మండల వ్యవసాయాధికారి శ్యామ్‌బాబు, మండల ఉద్యానశాఖ అధికారి రెడ్డెయ్య, తదితరులు పాల్గొన్నారు. ==

## వేంపల్లె అమ్మవారిశాలలో క్షీరాబ్ధి ద్వాదశి వేడుకలు



వేంపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త : వేంపల్లెలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో బుధవారం క్షీరాబ్ధి ద్వాదశి వేడుకలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ముక్కోటి దేవతలు కొలువై ఉండే తులసి బృందావనం సమక్షంలో విష్ణు సహస్రనామ పారాయణం, తులసిదామోదర పూజ నిర్వహించామని మహిళా మండలి అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా విష్ణు, కృష్ణ తులసి అష్టోత్తరాలు నిర్వహించి ఉసిరిక దీపం వెలిగించారు. తులసి ప్రదక్షిణం చేశారు.

## నేడు లీలావతి ఆసుపత్రి నందు షుగర్ ఉచిత వైద్య శిబిరం:

రైల్వేకోడూరు,నవంబర్ 13,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు పట్టణంలోని లీలావతి ఆసుపత్రి నందు గురువారం చిల్డ్రన్స్ డే సందర్భంగా బీపీ షుగర్ వ్యాధులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యులు డాక్టర్ దామోదర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా తమ ఆసుపత్రి నందు ఉచిత రక్తపరీక్షలు నిర్వహించి బి పి,షుగర్ వ్యాధికి ఉచిత వైద్యాన్ని అందజేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని రైల్వేకోడూరు గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దామోదర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సాహిత్య,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి నవసమాజ నిర్మాతలు

- బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, నవంబరు 13, ప్రభాతవార్త: నేటి బాలలే రేపటి నవసమాజ నిర్మాతలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం విశేష కృషి చేయడంతో పాటు స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి దేశ ప్రదానిగా, ప్రపంచంలో గొప్ప దేశంగా భారత్ ఎదగడానికి నెహ్రూ చూపిన దార్శనికత, ఉదాత్త భావాలు ప్రతి ఒక్కరికి మార్గనిర్దేశకాలన్నారు. చిన్నారులు దేశానికి వెలకట్టలేని ఆస్తి అని చదువుకు జగన్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## క్యాన్సర్‌పై సర్వేకు ప్రజలు సహకరించాలి

బద్వేలు రూరల్, నవంబర్13 (ప్రభాతవార్త):



గురువారం నాడు జరగనున్న క్యాన్సర్‌పై సర్వేకు ప్రజలంతావైద్య సిబ్బందికి సహకరించాలని తొట్టిగారిపల్లె వైద్యాధికారి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం బద్వేలుమండలంలోని తొట్టిగారిపల్లె పీహెచ్‌సీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వినయ్‌కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను అంతమొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందనిఇందులో భాగంగా రొమ్ముక్యాన్సర్, నోటీ, గర్భాశయ క్యాన్సర్లను ప్రథమ దశలోనే గుర్తించి వైద్యం అందించడంజరుగుతుందన్నారు. అలాగే ఇతర వ్యాధులపై ఆహార అలవాట్లపై సర్వే జరుగుతుందన్నారు. ఈ సర్వే వారానికిమూడు రోజులు దాదాపు 9 నెలల పాటు జరుగుతుందన్నారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలన్నారు.

## పట్టణ సుందరీకరణకు ప్రజలందరూ సహకరించాలి

బద్వేలు అర్బన్, నవంబర్13 (ప్రభాతవార్త):



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రజలందరూ సుందరీకరణకుతమవంతుసహకారం అందించాలని మున్సిపల్ కమిషన్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా తాత్కాలిక ఆక్రమిత నిర్మాణాలు, రోడ్డుకనిపించని విధంగా ఏర్పాటు చేసుకున్న బోర్డులు, వ్యాపార ప్రకటనలతో కూడినబోర్డులను తొలగించాలన్నారు. అలాగే రోడ్డు అంచులలో పెట్టిన కట్టెలు మరియు ఆక్రమిత కట్టడాలు తొలగించారు.రోడ్డుపై చెత్త వేసినందుకు కొంతమందికి జరిమానా విధించడం జరిగింది. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికిసకాలంలో అన్ని రకాల పన్నులు చెల్లించాలన్నారు.

## ప్రభుత్వ పథకాల మంజూరుకు ఎన్‌పీసీఐ లింక్ తప్పనిసరి

బద్వేలు అర్బన్, నవంబర్13 (ప్రభాతవార్త):

ప్రభుత్వ పథకాల అర్హతకు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ బ్యాంక్‌ఖాతాకు ఆధార్‌లింక్‌తో పాటు ఎన్‌పీసీఐ లింక్ కూడా యాక్టివ్ చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సూచించారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి శనివారం సాయంత్రం వరకు పురపాలక కార్యాలయం నందు పోస్టాఫీసు వారు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నారని, దీనిని అన్ని సచివాలయాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కావున ఆధార్ కార్డు మరియు మొబైనెంబర్‌తీసుకు రావాలని, అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంటిని జియో ట్యాగింగ్ చేయించుకోవాలని తెలిపారు.

## రేపు కార్తీక మహా దీపోత్సవంను జయప్రదం చేయండి

కాశినాయన, నవంబర్13 (ప్రభాతవార్త):

కాశినాయన మండలంలోని శ్రీ అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వర కాశినాయనఆశ్రమంలో కార్తీక మహా దీపోత్సవం ఈ నెల 15వ తేది కార్తీక పౌర్ణమి సందర్భంగా వెయ్యి దీపాలతో దీపోత్సవంనిర్వహించనున్నారు. మండలంలోని గొంటువారిపల్లె, వరికుంట్ల, బాలాయపల్లె సమీపంలో వెలసినశ్రీ అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వర కాశినాయన ఆశ్రమంలో కార్తీక మహా దీపోత్సవంను సాయంకాలంల 4 నుంచి6 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో క్యాంటిన్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

కాశినాయన, నవంబర్13 (ప్రభాతవార్త):



పోరుమామిల్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంటిన్ ఏర్పాటుకుఆసక్తి కలిగిన వారిని దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ బుధవారంఒక ప్రకటనలో తెలిపారు. క్యాంటిన్ ఏర్పాటుకు ప్రభుత్వ నియమం ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు. ఈ నెల15వ తేదిలోపు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో ప్రయత్నించి అనుకున్నది సాధించాలి

కాశినాయన, నవంబర్13 (ప్రభాతవార్త):



విద్యార్థులు పట్టుదలతో ప్రయత్నించి అనుకున్నది సాధించాలని ప్రిన్సిపాల్ సౌజన్య పేర్కొన్నారు. గురువారం కాశినాయన మండలంలో ఆదర్శ పాఠశాల నరసాపురంలో ప్రిన్సిపాల్‌సౌజన్య ఆధ్వర్యంలో 9,10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు నైతిక విలువలు, క్రమశిక్షణ, లక్ష్య సాధనపై సైకాలజిస్ట్,ఎస్టీయూ నాయకులు రామక్రిష్ణారెడ్డి ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ వంటి అంశాల గురించి తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిర్మల, ఎస్టీయూ సీసీఎస్ కమిటి కన్వీనర్ సుబ్రమణ్య, ఎస్టీయూ నాయకులు రమణ,ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణం కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

బద్వేలు, నవంబర్ 13 ఖ(ప్రభాతవార్త):

పట్టణంలోని నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో బుధవారంపలు కంపెనీల హెచ్‌ఆర్‌ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలు నిర్వహించిన వారిఓల జి టెక్,జైన్‌కీర్తి, జైనెక్స్ ఎడ్యుకేషన్ కంపెనీలు ఉన్నాయి. ఐటి విద్యలో శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు ఉనా న్యయనిఆయా కంపెనీల వారు తెలిపారు. కళాశాలలో బిఎస్సీ కంప్యూటర్‌సైన్స్ మూడవ సంవత్సరం చదువుతున్నవిద్యార్థినిలైన మనోజ్ఞ, హరిత, వెంకటసాయి, సరస్వతి, జ్యోతిలు ఎంపికైనట్లు కంపెనీల హెచ్‌ఆర్‌లు ఉఫియాన్,షాహిద్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల పరిపాలనాదికారి సాయిక్రిష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ,అధ్యాపక బృందం అభినందించారు.

## నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

తొండూరు, నవంబరు 13, ప్రభాతవార్త :

తొండూరులోని శాఖా గ్రంథాలయంలో ఈనెల 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, పద్యపఠనం, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈనెల 20న విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని ఆమె తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనాలని ఆమె కోరా

## భూసార పరీక్షలు తప్పనిసరి

రైల్వేకోడూరు,నవంబర్ 13,ప్రభాతవార్త:



రైల్వేకోడూరు మండలంలోని బొజ్జవారిపల్లె,ఉర్లగడ్డ పోడు గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది,అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయం కలిగిన ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని అదే విధంగా పంటలకు వచ్చే చీడ పీడలను సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా పరిష్కార మార్గాలను ఎంచుకోవాలని తెలిపారు.వ్యవసాయ అధికార సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకకు ఇస్తున్న విత్తనాలను,ఎరువులను తదితర పథకాల ద్వారా లబ్ది పొందవచ్చునని అన్నారు.రైతులు పంటల మార్పిడి ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని పొందే విధంగా రైతులకు చేకూరాలని సుధాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బొజ్జవారిపల్లె సర్పంచ్ సుబ్బయ్య,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు కుటుంబానికి రూ.2.5లక్షలు ఆర్థిక సాయం అందజేసిన అదనపు ఎస్పీ (పరిపాలన) ప్రకాష్‌బాబు

కడప క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:

కమలాపురం పీఎస్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన ప.ఆంజనేయులు నాయక్ (2083) కుటుంబానికి జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రూ.2.5లక్షలు ఆర్థిక సాయాన్ని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాష్‌బాబు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. పోలీసు వితరణ నిధి నుంచి ఈ ఆర్థిక సాయం అందజేశారు. హోంగార్డు మాతృమూర్తి ధార్మికి అందజేశారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనాధికారి జ్యోతి, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయక్, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్ పాల్గొన్నారు.



## అత్తిరాల కామాక్షమ్మ కార్తీక ఉత్సవాలకు కాసుల తిప్పలు

**రాజంపేట,నవంబర్ 13,ప్రభాతవార్త :**



రాజంపేట మండలంలోని అత్తిరాల త్రైతేశ్వర కామాక్షమ్మ కార్తీక ఉత్సవాలు పౌర్ణమి రోజు నిర్వహించేందుకు అధికారులు కాసుల కోసం తిప్పలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ టూరిజం ఆద్వర్యంలో హత్యరాలను పర్యాటక కేంద్రంగా పరిగణించేందుకు కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగా ఈ నెల 15న శుక్రవారం వచ్చే కార్తీక పౌర్ణమి సందర్భంగా హత్యరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏపీ టూరిజం శాఖ, ఎండోమెంట్ శాఖ రంగంలోనికి దింపింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆరోజు అత్యంత వైభవంగా పూజలు, అభిషేకాలు సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టేందుకు ప్రభుత్వం ఆదేశించింది. ఆ మేరకు ఈ రెండు శాఖల అధికారులు కూడా కసరత్తు చేస్తున్నారు. అయితే ఈ రెండు శాఖలు కలసి నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో టూరిజం శాఖ చేతులెత్తేసి పూర్తి స్థాయి ఖర్చులు దేవాదయ శాఖ మీదనే వేసినట్లు తెలిసింది. దీంతో ఆ శాఖాధికారులు చేసేదేమి లేక టూరిజం శాఖ చేపట్టే కార్యక్రమాలకు ఎండోమెంట్ నిధులు ఖర్చు చేసే పరిస్థితిలు లేక కార్యక్రమాలు కొనసాగించేందుకు కాసుల కోసం వారు పడుతున్న తిప్పలు వర్ణణాతీతంగా ఉన్నాయి. ఎంతో కాలానికి మెట్ట మొదటి సారిగా హత్యరాలను పర్యాటక కేంద్రంగా చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలిచ్చి కార్తీక పౌర్ణమి రోజు పురష్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేందుకు నిధుల కొరత ఎండో మెంట్ శాఖాధికారులను బాగా వేధిస్తున్నట్లు తెలుస్తోంది. భక్తులకు కోరిన కొర్కెలు తీర్చే హత్యరాల కామాక్షమ్మకు కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు కాసుల కొరత ఏర్పడింది. ఈ విషయమై ఎండోవెంట్ శాఖ అధికారి విశ్వనాథ్‌ను స్థానిక అధికారి కొండారెడ్డిలను వివరణ కోరగా ఈ కార్యక్రమాలలో కళ్యాణాలకు, అభిషేకాలకు, ప్రత్యేక పూజలకు, హారతులకు, దేవాదయ శాఖ నిధులు ఖర్చు చేయాల్సి ఉండగా టూరిజం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఆ శాఖే ఖర్చు చేయాల్సి ఉంది. అయితే ఆ శాఖ చేతులెత్తడంతో ప్రభుత్వాదేశాలను భేఖాతరు చేయలేక కాసుల కోసం దాతలను వెతకడం మొదలు పెట్టామన్నారు. అవసరమైతే అప్పులు తెచ్చైనా కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తామన్నారు. శుక్రవారం ఉదయం 4.30 నుండి రాత్రి 9.30ల వరకు రుద్రాభిషేకాలు, కుంకుమార్చన, గోమాత ప్రదక్షిణలు, త్రైతేశ్వర స్వామి వవారి కళ్యాణం, కార్తీక రుద్రాభిషేకం, వన భోజనాలు, కోలాటం, పండర భజన, వంటి సాంస్కృతిక కార్యక్రమాలు శిఖర దీప దర్శనం, దీపోత్సవం హత్యరాల లోని చెయ్యేరు నది వద్ద గంగ హారతి, రదోత్సవం, గిరి ప్రదర్శన గ్రామోత్సవాల వంటి అనేక కార్యక్రమాలను అవస్థలు పడైనా అద్భుతంగా నిర్వహిస్తామని వారు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల తీరు దిగజారడం శోఛనీయం

**- ఎమ్మెల్యేలకు మంచి భోజనం పెట్టలేని ప్రభుత్వం - వైసీపీ రాష్ట్రష నేత సాయినాథ్‌శర్మ**



**కమలాపురం, నవంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలకు మంచి భోజనం పెట్టలేని ప్రభుత్వం ఇక రాష్ట్రాన్ని మంచిగా ఎలా పరిపాలిస్తుందని వైసీపీ రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సాయినాథ్‌శర్మ ప్రభుత్వ తీరును విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా సోమవారం అసెంబ్లీకి హాజరైన అధికార పార్టీ కూటమి ఎమ్మెల్యేలు తమకు భోజనం సరిగా పెట్టలేదంటూ తాము తినే భోజనం ఏమాత్రం రుచిగా లేదంటూ సరైన భోజనం లేక తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఫిర్యాదు చేయడం సుధీర్ఘ పరిపాలన అనుభవమని చెప్పుకునే ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేల భోజనం విషయంలో చివరకు స్పీకర్ ద్వారా మంచి భోజనం కోసం సిఫార్సు చేయించుకునే పరిస్థితికి కూటమి ప్రభుత్వ పాలకుల తీరు దిగజారడం శోఛనీయమన్నారు. రాష్ట్రంలో కక్షపూరిత వాతావరణం సృష్టించడానికి శ్రద్ధ పెడుతున్న పాలకులు ఎమ్మెల్యేలకు మంచి భోజనం పెట్టడంలో శ్రద్ధ తీసుకోకపోవడం వారిని అవమానపరిచినట్లే అన్నారు. ఎమ్మెల్యేలకు అన్ని వసతులు సమకూర్చిన ఘనత రాష్ట్ర మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సోషల్ మీడియా వ్యతిరేక పోస్టులపై చర్యల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన అధికారపక్షం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం పట్ల శ్రద్ధ కనబరచకపోవడం విచాకరమన్నారు. పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కూటమి పాలకులు కృషి చేయాలని ఆయన హితవు పలికారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**కడప లీగల్, నవంబరు 13, ప్రభాతవార్త:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటంరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ కడప నగరం బిల్టప్ సర్కిల్ నందు బుధవారం మత్తు పదార్థాలు వ్యసన నిర్మూలన కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్సా మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన పథకం 2015, లీగల్ సర్వీసెస్ హెల్త్ లైన్ నెంబర్ 15100, మత్తు పదార్థాల వ్యసనానికి గురైన వారికి ఈ కేంద్రం నందు కౌన్సిలింగ్ నిర్వహించి పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ అండ్ సీనియర్ సిటిజన్ ఆర్‌వీ కృష్ణ కిశోర్, మత్తు పదార్థాల వ్యసన నిర్మూలన కేంద్రం నిర్వాహకులు, వైద్యులు, ఎన్జీవోలు, ప్రజలు పాల్గొన్నారు.

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆడియో మెట్రేషన్ పరీక్షలు

**- హియరింగ్ మిషన్లు, 3వీల్ చైర్లు, 1 టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, 1 ట్రైసైకిల్ పంపిణీ**

**కడప లీగల్, నవంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి సూచనల మేరకు నగరంలోని ఓల్డ్ రిమ్స్ నందు గల ఆల్‌షిఫా మానసిక కలాంగుల కేంద్రం మరియు దర్శిని హ్యాండీక్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ స్పెషల్ ఫర్ హియరింగ్ అండ్ మెంటలీ రేటర్డెడ్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ అండ్ సీనియర్ సిటిజన్ ఆర్‌వీ కృష్ణ కిశోర్, ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ తెరపిస్ట్, ఆశ్రయ ఆకృతి ప్రత్యేక పాఠశాల, ఆల్‌షిఫా మానసిక వికలాంగుల కేంద్రం, దర్శిని హ్యాండీక్యాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ స్పెషల్ ఫర్ హియరింగ్ అండ్ మెంటలీ రేటర్డెడ్ నిర్వాహకులు, టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### కమలాపురం డీసీసీ బ్యాంక్ మేనేజర్‌గా వెంకట సునీత



**కమలాపురం, నవంబరు 13, ప్రభాతవార్త:** కడప ప్రధాన కార్యాలయం నుంచి కమలాపురం డీసీసీ బ్యాంక్ మేనేజర్‌గా ఎం.వెంకట సునీత బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన బ్యాంక్ మేనేజర్ సుధీర్‌రెడ్డి పదోన్నతిపై కడప ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు.

### నూతన ధ్వజస్తంభం ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో మంత్రి సోదరుడు, టీడీపీ యువ నాయకులు డా.లక్ష్మీప్రసాద్‌రెడ్డి



**సంబేపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** బుధవారం మండలంలోని శ్రీశ్రీశ్రీ దేవరాయ నల్ల గంగమ్మ అమ్మవారి నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవంలో టీడీపీ యువ నాయకులు డా.లక్ష్మీప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ అధికారులు, వేదపండితులు పూర్ణకుంభం మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ అధికారులు సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చొరవతో ఆలయం చుట్టూ సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.1.73కోట్లు వ్యయంతో చేపట్టడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి మరింత సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామరాజు, టీడీపీ యువ నాయకులు మట్లి వేణుగోపాల్‌నాయుడు, సురేష్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, టీడీపీ నాయకులు దేవపట్ల శేఖర్‌రెడ్డి, బీజేపీ నాయకులు రేపన శివప్రసాద్, శివారెడ్డి, ధన, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ సహాయ సంచాలకులు నాగరాజు



**సిద్దవటం, నవంబరు 13, ప్రభాతవార్త:** సిద్దవటం మండలంలోని బొగ్గిడివారిపల్లి, పెద్దపల్లి రైతు సేవా కేంద్రాలను బుధవారం ఉదయం వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించి ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ పరికరాల సరఫరా వంటలి అంశాలపై సమీక్ష నిర్వహించారు. రబీ సీజన్ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం నేకనాపురం గ్రామంలో వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు సందీప్ సింహ యాదవ్, ప్రమ్ సందీప్, సర్పంచ్ అయం ఈశ్వర్‌రెడ్డి, రైతులు పిడుగు ఎల్లారెడ్డి, ఉద్దండపు శీనయ్య, పిడుగు సుబ్బారెడ్డి, వీరణాల రామచంద్ర, జ్యోతి ఎల్లారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో నిధులు - తెదేపా నేత పుత్తా బాబు



**సిద్దవటం, నవంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు ుసారథ్యంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు అమలు చేయడం హర్షించదగ్గ విషయమని తెదేపా నేత పుత్తా బాబు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన తన స్వగృహంలో మాట్లాడుతూ 19 నుంచి 59 సంవత్సరాల వయసు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు చెందిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఆర్థి సాయం అందించడం కోసం ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3341.82 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. కొంత మంది సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించలేదని ప్రభుత్వంపై బురద జల్లడం మానుకోవాలని హితవు పలికారు. వైకాపా ప్రభుత్వంలో మీరు చేసిన దందాలు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో రైతులకు చేసిన ఘరానా మోసాలు ప్రజలు మరవరన్నారు. సీఎం చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ రాష్ట్రాన్ని ముందుకుతీసుకెళ్తున్నార నిఎన్నికల్లోఇచ్చినసూపర్‌సిక్స్ పథకాలనుఒక్కొక్కటి అమలు పరుస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రబుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకుని ఉన్నారని ఆయన తెలిపారు.

### మంచానికే పరిమితమైన వ్యక్తికి ఆర్థిక సాయంతో పాటు టీడీపీ సభ్యత్వ నమోదు



**సిద్దవటం, నవంబరు 13, ప్రభాతవార్త:** మండలంలోని భాకరాపేట సమీపంలో మలినేని పట్నం గ్రామంలో సిద్దయ్య అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి వెన్నుముక దెబ్బతింది. దీంతో ఆ వ్యక్తి మంచానికే పరిమితం కావడం జరిగింది. అప్పటి నుంచి ఆ కుటుంబానికి ఎటువంటి ఆసరా లేకపోవడంతో కొంత మంది స్వచ్ఛంద సంస్థలు ఆర్థిక సాయం అందిస్తూ వారిని ఆదుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సిద్దవటం టీడీపీ నాయకుడు కాడే చెంచయ్య నాయుడు బుధవారం రాత్రి ఆ వ్యక్తికి టీడీపీ సభ్యత్వంతో పాటు రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఇలాంటి నిరుపేదలను ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యక్తిగత రుణాల పంపిణీలో మన జిల్లాదే అగ్రస్థానం- డీపీఎం ప్రసాద్‌రెడ్డి



**తంబళ్లపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** ఐకేపీ ద్వారా వ్యక్తిగత రుణాల పంపిణీలో అన్నమయ్య జిల్లా మొదటి స్థానంలో నిలిచినట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తంబళ్లపల్లి కార్యాలయంలో ఏపీఎం గంగాధర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 6900 మంది వ్యక్తిగత రుణాల పంపిణీకి గాను ఇప్పటికి 2515 మంది పలు రకాల జీవనోపాధికి రుణాలు పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఈ వ్యక్తిగత రుణాలలో పాడిఆవులు పెంపకం, పండ్ల తోటల పెంపకం, ఫుడ్ ప్రాజెక్టు, వ్యవసాయాభివృద్ధి పనులపై దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రాజెక్టుకు అనుగుణంగా రూ.5 నుంచి రూ.10లక్షల వరకు ఇచ్చినట్లు చెప్పారు. పొదుపుతో పాటు వీవో, సీఏఎఫ్, ఉన్నతి, శ్రీనిధి నిధులు సైతం మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాల్సి ఉందని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి మహిళా లక్షాధికారి కావాలని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఆయన వెంట సీసీలు రమణ, నరసింహులు, ఆదిలక్ష్మి, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మమ్మ, వీవో సభ్యులు పాల్గొన్నారు.

## శరవేగంగా గోకులాల నిర్మాణాలకు శ్రీకారం



**తంబళ్లపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మంజూరైన గోకులాల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయడానికి శ్రీకారం చుట్టినట్లు ఏపీవో అంజనప్ప తెలిపారు. బుధవారం ఆయన ఈసీ రామన్నతో కలిసి మండలంలోని గోపిదిన్నె, తంబళ్లపల్లె పంచాయతీలలో గోకులాల నిర్మాణాలకు మార్కింగ్ ఇవ్వడం జరిగింది. గోకులాలు 2 ఆవులకు 3.5 మీటర్ల పొడవు, వెడల్పు, 4 ఆవులకు 7 మీటర్ల పొడవు, 300 మీటర్ల వెడల్పు, 6 ఆవులకు 9 మీటర్లు పొడవు, 3.5 మీటర్లు వెడల్పుతో నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. వీరి వెంకట టెక్నికల్ అసిస్టెంట్లు శేఖరమ్మ, శంకర, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, గొబ్రే నాయక్ లబ్ధిదారులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

### తంబళ్లపల్లెలో లో ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం - ట్రాన్స్‌కో ఏడీఈ గోవిందరెడ్డి



**తంబళ్లపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో గత కొంత కాలంగా లో ఓల్టేజ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి తంబళ్లపల్లె 11 కేవీ సబ్ స్టేషన్‌లో కెపాసిటర్ బ్యాంక్ ఏర్పాటు అదే విధంగా క్రాస్‌రోడ్డుతో పాటు పలుచోట్ల అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు పనులు పూర్తి కావడంతో బుధవారం ఏడీ గోవింద్‌రెడ్డి సబ్ స్టేషన్‌లోని కెపాసిటర్ బబ్యాంక్, పీటర్లలో ఓల్టేజ్ స్టెప్ ఆఫ్, స్టెప్‌డౌన్, టుఎంఎంఏ కెపాసిటర్‌ను పరిశీలించారు. తంబళ్లపల్లె పట్టణంలో భవిష్యత్తులో లో ఓల్టేజీ సమస్య రాకుండా చర్యలు చేపట్టామని విద్యుత్తు సమస్యలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఆయన వెంట ఏఈ శేషుకుమార్, లైన్ ఇన్‌స్పెక్టరు భాస్కర్, లైన్‌మెన్లు శంకర, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాలలో పొగ తాగితే చర్యలు తప్పవు- ఏఎస్సై మధుసూదనాచారి



**కలికిరి, నవంబరు 13, ప్రభాతవార్త:** బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని ఏఎస్సై మధుసూదనాచారి హెచ్చరించారు. బుధవారం మండలంలోని కలికిరి క్రాస్ 4 రోడ్ల కూడలిలో బహిరంగ ప్రదేశాల్లో పొగతాగిన వారిపై ఏఎస్సై, సిబ్బంది జరిమానా విధించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసిన వారిపై అలాగే అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, కానిస్టేబుళ్ల మునిరత్నం, రెడ్డప్ప, ఎల్.రాజా, హోంగార్డులు పాల్గొన్నారు.

## రబీ పంటల బీమా రైతులే చెల్లించాలి

**పెండ్లిమర్రి, నవంబరు 13, ప్రభాతవార్త:** పెండ్లిమర్రి మండలంలోని పెండ్లిమర్రి, పగడాలపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి నాగభూషణ్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ 2024లో పంటల సాగు చేసుకునే రైతులు బీమా మొత్తం రైతులే చెల్లించాలని ఆయన తెలిపారు. బ్యాంకు రుణం తీసుకున్న రైతులు బ్యాంకులే దానిని రుణంలోనే మినహాయించుకుంటటారు. రుణం తీసుకొన్నవారు మీ సేవా కేంద్రాల్లో తమ ఖాతాలున్న బ్యాంకుల్లో చెల్లించాల్సి ఉంటుంది. బీమా వర్తించాలంటే రైతులు ఈ పంట కింద తప్పనిసరిగా నమోదు చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి గంగాధర్‌రెడ్డి, గ్రామ ఉద్యానవన సహాయకురాలు వసంతకుమారి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

### 14 నుంచి 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**పెండ్లిమర్రి, నవంబరు 13, ప్రభాతవార్త:** ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ుస్థానిక గ్రంథాలయ అధికారి టి.మల్లేష్‌రెడ్డి తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బాలల దినోత్సవం పుస్తక ప్రదర్శన చిత్రలేఖనం వ్యాసరచన పద్య పఠనం పోటీలు నిర్వహించి పోటీలలో గెలిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 20వ తేదీ బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను గ్రంథాలయంలో నమోదు చేసుకోవాలన్నారు.

### 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

**ఖాజీపేట, నవంబర్ 13, ప్రభాతవార్త:** ఖాజీపేట మండల శాఖ గ్రంధాలయం నందు నవంబర్ 14 నుండి 20వ తేది వరకు జరిగే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాల గోడ పత్రికను స్థానిక మండల విద్యాశాఖ అధికారిణి నాగ స్వర్ణలత గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సంధర్భంగా శాఖ గ్రంధాలయ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ 7రోజుల పాటు నిర్వహించే ఈ వారోత్సవాలలో భాగంగా విధ్యార్థులకు పుస్తక పఠనం, వ్యాసరచన మరియు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేయబడునని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనదలచిన విధ్యార్థులు వారి పేర్లను శాఖ గ్రంధాలయం నందు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిడిసి నిర్వాహకులు వాగ్దాడం శివశంకర్, బాలికల పాఠశాల ఉపాధ్యాయులు ఉమాదేవి పాల్గొన్నారు.

## కన్నుల పండువగా వీరబ్రహ్మేంద్ర స్వామి శిలామూర్తికి క్షీరాభిషేకం



**బ్రహ్మంగారిమఠం, నవంబర్13 (ప్రభాతవార్త):** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేద్రస్వాములవారి 416వ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆలయ ఫిట్ పర్సన్ శంకర్‌బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యాచారీల ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామి శిలామూర్తికి క్షీరాభిషేకం కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ జయంతి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు కార్తీక శుద్ధ ద్వాదశి పురస్కరించుకుని స్వామివారు అవతరించిన పవిత్ర సుదినాన్ని పురస్కరించుకుని 416 కళశాలతో పూర్వపు పీఠాధిపతి కుమారులైన వెంకటాద్రి స్వామి,వీరభద్రయ్య స్వామి, వీరంబొట్లయ్య స్వామి, వారి సతీమణులు మరియు మహిళలు తమ తల మీద పెట్టుకుని పురవీధులగుండా పాతూలరు విద్యార్థులు కోలాటాలతో మేళతాళాలలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఖచ్చితంగా ప్రతిసారి వర్షం రావడం ఆనవాయితీగామారిందని, ప్రజలు , భకులు జై వీరబ్రహ్మజై, గోవిందమాంబపై నామస్మరణతో మఠం పురవీధులు మార్మోగాయి. అలాగే రాత్రికి స్వామివారికి కళ్యాణ కార్యక్రమం ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ లాంఛనాలతోమహానంది ఈవో కాలువ శ్రీనివాసుల రెడ్డి , ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ చేతికి పట్టువస్త్రాలు అందించారు. అలాగేభక్తులు సౌకర్యార్థం ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేసి ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పిట్ పర్సన్ చర్యలు చేపట్టారు.

## రాష్ట్ర సరిహద్దులు దాటుతున్న ఎర్రబంగారం - దొరికినోడు దొంగ.. దొరకనోడు దొర..



**ఓబులవారిపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** ఎన్ని ప్రబుత్వాలు వచ్చినా ఎంత మంది అధికారులు నిఘా నేత్రాలు కట్టడి చేస్తున్నా జరిగేవి జరుగుతూనే ఉన్నాయన్న ఆరోపణలు లేకపోలేదు. రాష్ట్ర సరిహద్దులు ఎర్రబంగారం దాటుతోందది. చాపకింద నీరులా ఎర్రచందనం స్మగ్లింగ్ అవుతూనే ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. దొరికినోడు దొంగ.. దొరకనోడు దొర అన్నట్లు ఎర్రచందనం మూడో కంటికి తెలియకుండా రాత్రివేళల్లో దేశ సరిహద్దులు ఽకూడా దాటుతుందన్న అభియోగాలు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల దొరికినప్పటికీ కొండంత దొరికితే గోరంత దొరికిన చందంలా చూపుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసఉకొని ఎర్రచందనం అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని పలువురు అటవీ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## ఆటలతోనే మానసిక ఉల్లాసం..

**మండల విద్యాశాఖ అధికారిణి నాగ స్వర్ణలత**



**ఖాజీపేట, నవంబర్ 13, ప్రభాతవార్త:** విద్యార్థులకు ఆటలతోనే మానసిక ఉల్లాసం ఉంటుందని ఎంఈఓ నాగ స్వర్ణలత అన్నారు. ఖాజీపేటలోని ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పద్మ మహిళా మండలి అధ్యక్షురాలు చిన్న అమ్ములు విధ్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ఎంఈఓ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా ఎంఈఓ నాగ స్వర్ణలత మాట్లాడుతూ చిన్న తనం నుంచి విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడ మక్కువ చూపించాలని అన్నారు. బారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం అయిన నవంబర్ 14వ తేది దేశం మొత్తం బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. క్రీడలలో రాణించిన విధ్యార్థులకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉన్న విశయాన్ని గుర్తు చేశారు. విద్యతో పాటు క్రీడలలో కూడ పాల్గొనడం వల్ల మానసిక, శారీరక ఉల్లాసం కలిగి మరింత ఉత్సాహంగా విధ్యార్థులు ఉంటారని ఉపాధ్యాయులు కూడ విధ్యార్థులను క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. సాంఘీక సేవా కార్యక్రమ సంస్కర్త విష్ణు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అన్నటువంటి అక్షర సత్యాలని నిజం చేస్తూ విధ్యార్థులందరు చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, గురువులకు పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయనరసింహ, సంస్థ ముఖ్య సలహాదారులు జూలియన్ రాజు, పిఈటీ మాస్టర్ ఆనంద్, విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

### ఆర్డీవో చేతుల మీదుగా బహుమతులు ప్రధానం

**చాపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక లక్ష్మిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విధ్యార్థులకు చిత్రలేఖణం వ్యాస రచనల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విధ్యార్థులకు జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి శ్రీ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేసినట్లు ప్రధాన ఉపాధ్యాయులు సూర్య నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమాకుమారి, ఎంఈఓ రవిశంకర్, వంశీకృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష

**దువ్వూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 23గ్రామ పంచాయితల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీకి సంబంధించిన రికార్డులన్ని సక్రమంగా ఉంచుకోవాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. అలాగే 100రోజులు పూర్తి చేసిన, దగ్గరలో ఉన్న కూలీలకు ఉన్నతీ పథకం కింద శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉద్యాన వణ పంటలకు ఉపాధి హామీ పథకం ద్వారా రాయితీ లభిస్తుందని వీటిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో ఏపీఓ వసంతకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### లక్ష్య సాధణలో నిష్పక్షపాతంగా పనిచేయాలి



ఉంటే అర్హత మేరకు మరల రుణం ఇప్పించేందుకు కృషి చేయాలని, ఇండ్లన్నింటిని త్వరగా నిర్మించుకునేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఎవరైన లబ్దిదారుకు ఇదివరకే ఇండ్లు ఉండి మరలా స్థలం పొంది ఇళ్లు కట్టకుండా ఉంటే పంచాయతీ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపీఎం, వీఆర్వో క్షేత్రస్థాయిలో తగు నివారణ చేసి సరైన ఆధారాలతో నివేదిక సమర్పించిన పిదప సదరు పట్టాను రద్దు చేయాలని తాసిల్దార్‌కు సూచించారు. ఇళ్ల నిర్మాణానికి సిమెంట్, స్టీల్ సమస్య లేదని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని సూచించారు. ఎక్కడైనా ఇసుక రీచ్‌లలో మిషన్లు, జెసిబిలు పెడితే వాటిని సీజ్ చేసి అధిక మొత్తంలో పెనాల్టీలు విధించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పల్లె పండుగలో చేపట్టిన పనులన్నింటిని వేగవంతంగా 100శాతం గ్రౌండింగ్ పూర్తి చేసి సంక్రాంతి లోగా నాణ్యతగా పనులన్నింటిని పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా అంశాలలోని లక్ష్యాలను చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా పూర్తిచేసి ప్రభుత్వానికి, జిల్లాకు మరియు మండలానికి మంచిపేరు తీసుకురావాలని అధికారులతో కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు సర్వే రాళ్ల మార్పింగ్ అంశంలో భాగంగా నందలూరు మండలంలో సర్వే పూర్తి అయిన నల్లదిమ్మాయపల్లె గ్రామంలో సర్వే రాయిపై ఉన్న భూ హక్కు భూ రక్ష అక్షరాలు, బొమ్ములు మిషన్‌తో చెరిపి వేసి పనిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సంధర్భంగా మొత్తం ఎన్ని సర్వే రాళ్లు ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా..మొత్తం 780సర్వే రాళ్లు ఉన్నాయని వాటన్నింటిపై ఉన్న అక్షరాలు, బొమ్మలు చెరిపి వేయడం జరుగుతుందని సర్వే శాఖ ఏడి కలెక్టర్‌కు వివరించారు. నిర్దిష్ట కాల ప్రకారం పనిని పూర్తి చేయాలని ఈ సంధర్భంగా కలెక్టర్ అధికారులతో పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాజంపేట ఇన్చార్జి ఆర్డీఓ లీలారాణి, సర్వే ఏడి భరత్‌కుమార్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులు, మండల సర్వేయర్లు, ఎంఈఓలు, వీఆర్వో, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Classified

ఊటుకూరి సుబ్రమణ్యం, వయస్సు 37 సంవత్సరములు,తండ్రి ఊటుకూరి శ్రీనివాసరావు, రైల్వే కోడూరు టౌన్, అన్నమయ్య జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అను అతను తన ఇంటి నుండి చిట్వేలికి వచ్చి ఉండి తన కవర్లో ఉన్న ఇండియన్ పాస్పోర్ట్ నెంబర్ ఓ3762990 చూసుకొనగా కనపడలేదు ఫోన్ నెంబర్ 9880859616

కుర్రపోతుల శంకరమ్మ వయస్సు 49 సంవత్సరములు భర్త కొనిపి నేని వేణుగోపాల్ నాయుడు నాగవరం వడ్డిపల్లి గ్రామం చిట్వేలి మండలం అన్నమయ్య జిల్లా అను ఆమె తన ఇంటి నుండి చిట్వేలు కి వచ్చి ఉండి తన కవర్లో ఉన్న ఇండియన్ పాస్పోర్ట్ నెంబర్ శి9305770 చూసుకొనగా కనపడలేదు ఫోన్ నెంబర్ 9966788034